## భర్త బద్ధకాన్ని వదిలించడానికి ఆమె చేసిన ప్రయత్నం ఫలించిందా?

# శ్రీమతిగారు

## ఆకెళ్ళ విజయలక్ష్మి కథ

ఆ రోజు ఆదివారం. ప్రొద్దున తొమ్మిది గంటలకే లేస్తాను నేను. నేను కదలటంతో మా ఆయన నావంక చూసి ఒక చిరునవ్వు పడేసి

"ఏవోయి కొంచెము కాఫీ ఇస్తావా" మళ్ళీ పేపర్లో తల దూరుస్తూ. ఆయనకి చిదానందస్వామి అని ముద్దుపేరు ఇంటా బయటా కూడా. చిరునవ్వు లేకుండా ఆయన మొహము చూడలేదు నేను. మా పెళ్ళయిన మూడేళ్ళలో అసలు నిజం చెప్పాలంటే ఇంకో భావమే చూడలేదు.

విపరీతమైన కోపముతో విసురుగా లేచాను. కొంచెము కసురుకోకూడదూ "ఇంకా పడుకోవటమేమిటి" అని. ఊహూ అలాంటి వేమీ ఉండవు. మా ఆయనకు అర్థం కాలేదు నా విసుగు. అసలెప్పుడర్థమైంది కనుకా. రోజులాగే ముప్పాళ్ళ వారికి జై కొట్టి మరీ దిగాను మంచము.

ఆయన కాఫీ అయింతర్వాత బాత్రూమ్‌లో దూరటము చూసి పేపర్లు ముందేసుకున్నాను. ఈ ఆదివారము కాదుకాని రెండు పేపర్లు వస్తాయి ఇంటికి. అబ్బ ఆయన ఆనందము చూసి భరించలేను. వాటిని చూడగానే, లేచినప్పటి నుంచీ నేను కాఫీ ఇచ్చేవరకు వాటిని చదివి స్నానాది కృత్యాలు అవగానే నేను ఇచ్చే వేడి వేడి ఇడ్లీలను ఆరగించి మళ్ళీ మొదలు పెడతారు చదవటం.

"ఇందాక రెండు గంటలు చదివారు కదండీ" అంటే నావంక ఒక చిరునవ్వు పడేసి "హెడ్‌లైన్స్ చూశానోయి డిటైల్డ్‌గా



[illegible]
అంతా అయ్యి నేను టేబుల్ మీద తెచ్చి
పెట్టేసరికి ఒంటిగంట అవుతుంది. కొబ్బరి భోజనము తర్వాత ఒక మూడు గంట
కాయ పచ్చడి మజ్జిగ పులుసు వేస్తే లు నిద్ర. టి.వి.లో సినిమా బాగలేకపోతే

ఇద్దరమూ అటు బజారులోకి పోయి ఏమైనా తినేసొస్తాము. ఇంగ్లీషు న్యూస్ చూసి పక్క మీద చేరటం. ఇదీ దిన చర్య.

రోజుల్లో నేను రోజంతా కలిసి ఆయనని మెలుకువగా ఒక ఐదు గంటలు చూస్తానేమో అందులో ఐదు పదులు మించి మాటలు ఉండవు. ఆయన ఒక కంపెనీలో ఆడిటరు.

సోమవారం ఆయనను పంపించి ఆలోచనలో పడ్డాను. ఏం చెయ్యాలి ఎలా మార్చాలి ?! మల్లాది వారి మందాకిని నుంచి చిన్న చిన్న చిట్కాలు వరకూ అన్నీ చదివాను. చెడ్డవాడిని, దురలవాట్లు ఉన్నవాడిని మార్చవచ్చుకాని అతి మంచివాడయిన మా ఆయనను మార్చటం బహుశా బ్రహ్మకు కూడా సాధ్యము కాదేమో. అయినా ఆపను నేను ఈ ప్రయత్నం.

"ట్రింగ్ ట్రింగ్" కాలింగ్ బెల్ మోతతో ఉలిక్కిపడి లేచి తలుపు తెరిచాను. శర్వాణి — సూట్ కేసుతో నా స్నేహితురాలు.

"ఇదేమిటే ఉత్తరం గ్రటాలు లేకుండా టెలిగ్రాంలాగా వచ్చావు?"

"ఏం చెయ్యనే ఇక్కడ మా ఆడపడుచు మరిది పెళ్ళి ఉంటేనూ" దీర్ఘం తీసింది.

"సర్లే రా ఇంక" దాని సూట్ కేస్ అందుకుంటూ లోపలికి నడిచాము.

దాని ఆడపడుచు ఇక్కడున్నా అది ఎప్పుడూ మా ఇంట్లోనే దిగుతుంది.

కాఫీ అయ్యాక కబుర్లలో పడ్డాము.

"మీ చిదానందస్వామి ఏమైనా మారాడుటే" అడిగింది.

ఒళ్ళు మండింది నాకు.

"అలా అడిగే బదులు ఏమైనా సలహాలు ఇవ్వకూడదూ" దాని మీద విరుచుకుపడ్డా.

"ఈ వన్నే అడిగావు. ఎప్పుడూ పెళ్ళాం కొంగు పట్టుకొని తిరిగే మా ఆయనకన్నా మీ ఆయన చాలా బెటర్" అంది శర్వాణి నేనిచ్చే టిఫిన్ లాగిస్తూ

"అయినా నివ్వేమన్నా కొడతాడా? తిడతాడా? తిరిగి ప్రశ్నించింది.

"అది కూడా చెయ్యడానికి బద్ధకమే తల్లీ" అసలు ముందు ఈ బెంగుళూరు వదిలి ఇంకో చోటుకి పోవాలి. ఈ వాతావరణం అలా ఏడిసింది. ఎంతసేపూ ముసుగు తీసుకొని పడుకోవాలనిపిస్తుంది" కోపమంతా చక్కటి బెంగుళూరు మీద చూపిస్తూ అన్నాను.

సాయంత్రం కాఫీలయ్యాక బాల్కనీలో కూర్చుని కబుర్లలో పడ్డాము. ఏడింటికి మా ఆయన బండి శబ్దము విని

"ఇంకా మార్చలేదుటే ఈ బండిని" అంది శర్వాణి

"ఎందుకులే అడుగుతావు. ఏడాది నుంచి కారు కొందామనే ప్రయత్నం. ఆయన నిర్ణయం తీసుకొనేసరికి ఇంకో ఏడాది పడుతుంది" అన్నాను.

మా ఆయన దానివంక ఒక చిరునవ్వు పడేసి లోపలికి వెళ్ళిపోయారు.

అక్కడే మండుతుంది నాకు.

"బాగున్నారా! ఎప్పుడొచ్చారు?" అని అడగకూడదూ. ఊహూ అలాంటివేమీ ఉండవు. ఇది కాబట్టి సరిపోయింది.

ఇంకొకళ్ళయితే అర్థం చేసుకుంటారా

"పరవాలేదులేవే. ఆ మాత్రం నేను అర్థం చేసుకోగలను" నా భుజం తట్టుతూ అంది శర్వాణి.

ముగ్గురం సుష్టుగా భోంచేశాము.

"రేపు పెళ్ళికి వెళ్ళింతర్వాత అటునుంచి స్టేషన్‌కి వెళ్ళి ఎల్లుండికి టికెట్ బుక్ చేసుకుందాము" రాత్రి ఇంగ్లీషు న్యూస్ చూస్తూ అంది.

"అలా మూడు రోజులకి రావడం ఎందుకు" కోపంగా అడిగాను.

"సర్లే ఇదన్నా ఇచ్చాడు మా మేనేజర్ సంతోషించు" అంది. అది హనుమకొండ ఎస్.బి.ఐ.లో ఉద్యోగం.

"మీరిద్దరూ ఎప్పుడొస్తారండి వరంగల్'' మా ఆయనని అడిగింది.

"రః సంవత్సరం వస్తామండి" చాలా సిన్సియర్‌గా జవాబు ఇచ్చారు శ్రీవారు. నమ్మేసింది శర్వాణి

"మా ఆయన అంతే నమ్మకు. అందరికీ అలానే చెబుతారు" అన్నాను గట్టిగా నవ్వేస్తూ.

మా ఆయన కూడా ఒక చిరునవ్వు పడేసారు.

పెళ్ళాం పరువు తీసిందే అని కోపమే లేదు ఆయనకు.


రుస రుస చూశాను. కాని ఏం లాభం.

రాత్రికి ఇద్దరికీ ముందుగదిలో పక్కలు వేస్తున్నప్పుడు

"అదేంటే నువ్వెందుకు ఇక్కడ పోయి మీ గదిలో పడుకో" చిలిపిగా చూస్తూ అంది శర్వాణి.

అసలు పెళ్ళయిన మూడేళ్ళలో ఒక్క రోజు కూడా ఆయన ప్రక్కన లేకుండా లేను. మా పుట్టింటికి వెళ్ళినా అంతే. కలిసే వెళ్ళేవాళ్ళము. అక్కడా అంతే.

నేను కూడా భరించలేను. ఆయన ప్రక్కలో వెచ్చగా పడుకోపోతే— మధ్య రాత్రి మెలుకువ వస్తే ఆయన మీద ఒక



వెయ్యి, కాలు వడేసి పడుకుంటాను. అసలు ఒక్కళ్ళా ఎలా పడుకుంటారు. పెళ్ళికాక ముందు అన్ని ఏళ్ళు అసలు ఒక్కదాన్ని ఎలా ఒంటరిగా పడుకున్నానా అని ఆశ్చర్యం. ఆయన అంతే నన్ను కరుచుకొని పడుకుంటారు.

దాని వంక కోపంగా చూసి "ఇవాళ ఇక్కడే పడుకుంటాము". నా మొహం ఎర్రగా కందిపోయినట్లు నాకు తెలుస్తోంది.

అది ఏదో చెప్పబోయింది.

"నువ్వు ఇంక నోర్మూసుకొని పడుకో" అన్నాను.

"మా ఆయనకి ఒక గ్లాసు నీళ్ళు మంచం క్రింద పెట్టి వచ్చి ముసుగుతన్నాను. నాకు తెల్సు ఆయన నాకోసం చూస్తూ ఉంటారని. కాని నా కోపం చూపెట్టటానికి ఇదే మంచి అవకాశము. నేను జారవిడుచుకోదల్చలేదు.

ఆయన ప్రక్కమీద అటు ఇటు దొర్లటం, దగ్గటం నాకు వినిపిస్తూనే ఉంది.

శర్వాణి కొంచెము ముసుగుతీసి

"పాపం వెళ్ళవే" అంది.

నా చూపులకి శక్తి ఉంటే అది భస్మం అయివుండేది.

"ఊ: పర్లే నాకెందుకు" అటు తిరిగి పడుకొంది.

రాత్రి చాలాసేపు నిద్రరాలేదు. అలసిపోయి ఎప్పుడో తెల్లవారు జామున కునుకు పట్టింది.

ముఖాన కిటికీ లోంచి ఎండ పడటంతో ఉలిక్కిపడి లేచాను.

ఆయన అప్పటికే లేచి స్నానం చెయ్యటం పూజ కూడా.

అయ్యో రామా! వంటింట్లో పరిగెట్టాను. గది గుమ్మంలో ఆయనని ఢీకొన్నాను.

"ఏంటే రాత్రి బాగా నిద్రపోయావా?" ఆయన గొంతులో కొంచెము కోపం. ఆశ్చర్యంగా చూశాను. మొదటిసారిగా ఆయన గొంతులో కొంచెము కోపము.

"ఊ బాగా నిద్రపోయాను. ఐదు నిముషాల్లో టిఫెన్ రెడీ చేస్తాను"

వేడి వేడి దోశెలు తినేసి కాఫీ తాగేసి నావంక ఒక చూపు పడేసి వెళ్ళారు.

నాకు విపరీతమైన ఆనందము వేసింది. బాగుంది ఇదేదో పని చేసేలాగుంది.

ఆ హుషారులో శర్వాణిని లేపాను.

"మీ ఆయన వెళ్ళారా? ఏంటె విశేషం" నామొహం చూస్తూ అడిగింది.

"ఏం లేదులే పద లేచి రెడీ అవు పెళ్ళికి వెళ్ళాలి కదా" దాన్ని బాత్‌రూంలోకి తోసాను.

కాఫీ స్టౌ మీద పెట్టి ఆలోచనలో పడ్డాను. ఇదేదో తప్పక పని చేసేలాగుంది.

"ఏమిటే కాఫీ మాడిపోతున్నా అలా చూస్తున్నావు నావంక ఆశ్చర్యంగా చూస్తూ అడిగింది.

ఉలిక్కిపడ్డాను "ఏం లేదులే"

దానికి మళ్ళీ కాఫీ పెట్టి ఇచ్చి ఇద్దరమూ రెడీ అయ్యాము.

పెళ్ళి ముహూర్తము తర్వాత భోజనము చేసి లాల్‌భాగ్ చూసి అటునుంచి విధాన సౌధ చూసి ఇంటికి వచ్చేసరికి సాయంత్రం ఆరయింది.

అప్పటికే ఆయన వచ్చి పడుకున్నారు.

"ఏమైందండీ" ఆయన ప్రక్కన కూర్చుంటూ అడిగాను.

"ఏం లేదులే కొంచెము అలసట అంతే" అన్నారు. "నేను కొంచెముసేపు నిద్రపోతాను" అన్నారు. కళ్ళు ఎర్రగా ఉన్నాయి రాత్రి జాగారణ గుర్తుచేస్తూ జాలేసింది. పాపం గట్టిగా కరుచుకోవాలన్పించింది. ఊహూ వద్దు అంతరాత్మ గట్టిగా హెచ్చరించింది.

"సరే" అంటూ వంట ప్రయత్నంలో పడ్డాను.

భోజనాంతరము మళ్ళీ ముందు గదిలో పడుకున్నాము నేను శర్వాణీ—

ఆయన కూడా అడగలేదు రమ్మని. బెట్టు చేస్తున్నట్టున్నారు. నేను కూడా చేస్తాను నాకేమి. అలానే పడుకున్నాము.

ఆయన పిలిస్తే వెళ్ళాలని నా ఆరాటం.

ఎలావో తెల్లవారింది. షరా మామూలే. మేమిద్దరమూ తిరిగి తిరిగి సాయంత్రం రావటం వంట చేసుకొని తిని పడుకోవటము అయింది.

మూడు రోజులు మూడు యుగాలుగా గడిచాయి.

నాలుగో రోజు పొద్దున ఏడింటికి మా ఆయన గొంతు వినిపించి ఉలిక్కిపడి లేచాను.

"ఏయ్ విజ్జీ లే ఇంకా ఎంతసేపు పడుకోవటం"

ముందు అర్థం కాలేదు. నన్ను పేరు పెట్టి పిలిచింది ఎవరో అవి శర్వాణీ కూడా ఉలిక్కిపడి లేచింది.

"నిన్ను కాదులే. నన్ను పిలిచింది నువ్వు పడుకో" లోపలికి వెళ్ళాను.

"ఎంతసేపు పడుకోవడం" ఆయన గొంతులో చిరాకు.

ఆయన దగ్గరికి వెళ్ళి మొహంలో మొహం పెట్టి చూస్తూ ఉండిపోయాను.

"ఏంటే అలా చూస్తావు? వెళ్ళు వెళ్ళు కాఫీ తీసుకురా" అన్నారు.

పరిగెట్టాను వంటింట్లోకి నా మనస్సు



## సినిమా

వెంకుబాబు, కన్నబాబు థియేటర్ నుండి వస్తున్నారు.

"ఈరోజు సినిమా చాలా బావుంది కదూ!" అన్నాడు వెంకుబాబు.

హఠాత్తుగా దారిమార్చి నడవసాగాడు కన్నబాబు.

"ఇటెక్కడికి!" అడిగాడు వెంకుబాబు.

"నిన్ను కళ్ళ డాక్టరుకి చూపించడానికి!" చెప్పాడు కన్నబాబు.

—గోరంటు శ్రీనివాస్ (కడప)

లో ఉద్వేగం. పెళ్ళయిన మొదటరాత్రిలా కాఫీ ఇచ్చాక అన్నారు.

"చూడు ఈ రోజు శెలవు పెడతాను. నీ ఫ్రెండ్, నువ్వు, నేనూ అలా బెన్నరఘట్ట చూసేసొద్దాము. బయట భోంచేసి సినిమాకి వెళ్దాము. సరేనా" చిరునవ్వుతో అన్నారు.

"ఆ" షాక్ మీద షాక్

"ఏంటి మాట్లాడవు?" అడిగారు

"ఊ అలానే" దిమ్మ తిరిగి శర్వాణి దగ్గరకి వచ్చి దాన్ని లేపాను.

అదీ అంతే!

"నేను విన్నాలే మీ ఆయన చెప్పటం" అంది.

అది దంతప్రక్షాళన తర్వాత కాఫీ తాగుతూ సోఫాలో కూర్చుంది.

"మీరు కొన్ని రోజులుండండి అన్నారు' ' మా ఆయన. అది కాఫీ తాగటం ఆపేసి ఆయన వంక చూస్తూ ఉండిపోయింది. కొంచెము తేరుకున్నాక అంది.

"లేదండీ ఇవాళ వెళ్ళాలి". రిజర్వేషన్ కూడా అయిపోయింది.

"సరే అయితే రెడీ అవండి వెళ్దాము" స్నానానికి వెళ్తూ అన్నారు.

ముగ్గురమూ రకరకాలు ఫోజులతో ఫోటోలు తీసుకున్నాము. ఏదో ఒకటి మాట్లాడుతూనే ఉన్నారు.

రాత్రి దానిని బండి ఎక్కించడానికి స్టేషన్‌కి వెళ్ళాము. అసలు అంత వరకూ ట్రాన్స్‌లోనే ఉన్నాను.

ఇంటి కొచ్చి తాళం తియ్యటం తరువాయి

ఆయన గట్టిగా కర్చుకున్నారు.

"ఏయ్ మొద్దూ హోపీనా" నా జుట్టులో వేళ్ళు దోపుతూ అన్నారు—

"ఇన్నేళ్ళూ అలా పెరిగానోయి. ముప్ఫైయేళ్ళు. నువ్వు వచ్చి అర్జంటుగా అలా ఉండద్దు ఇలా ఉండు అంటే ఎలా చెప్పు. అంత సడన్‌గా మారాలంటే కష్టము కదా. ఐ ప్రామిస్. నేను ప్రయత్నం చేస్తాను సరేనా" నా కళ్ళలోకి చూస్తూ అన్నారు. ఇంకెప్పుడూ నాకు దూరంగా పడుకోవద్దు.

ఆయన కళ్ళలోకి చూస్తూ ఉంటే ఈయన్నేను భావరహిత మొహం అంది ఛీ ఎంత తప్పు కౌగిలిలో దూరి గట్టిగా ముద్దు పెట్టుకుంటూ అనుకున్నాను.

